SATURDAY 12 JULY 2025 | THE HANS INDIA | HYDERABAD

# TGCHE announces admission schedules for EdCET-2025 & PECET-2025

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) has announced the admissions schedule for TG Ed.CET-2025 and TG PECET-2025.

During a meeting held on Friday, which was chaired by TGCHE Chairman Prof. V. Balakista Reddy, along with Vice-Chairpersons Prof. E. Prushotham and Prof. S.K. Mahmood, and Council Secretary Prof. Sriram Venkatesh, the committee released the counseling schedules for both entrance tests.

The official notification will be issued on July 14. The tentative start date for classes for TG Ed.CET-2025 is set for August 18, while classes for TG PECET-2025 will commence on August 11.



ఈనాడు శనివారం జులై 12, 2025

# ఫీజుల పెంపుపై మధ్యంతర ఉత్తర్వులివ్వలేం: హైకోర్టు

- కాలేజీల ప్రతిపాదనలపై 6 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని టీఏఎఫ్ఆర్సీకి ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపునకు అనుమతిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేయలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. 'మా విచక్షణాధికారాలను వినియోగించి ఫీజులను నిర్ణయించలేం.. ఒకవేళ అలాచేస్తే ఆ పనిచేయాల్సిన టీఏఎఫ్ఆర్సీ (తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ) కోరల్లేని పులిలాగా తయారవుతుంది' అని వ్యాఖ్యానించింది. కేవలం రిజిస్టర్లో నమోదుచేసిన వివరాల ఆధారంగా టీఏఎఫ్ఆర్సీ నిర్ణయం తీసుకుందని చెప్పలేమని తేల్చిచెప్పింది. రిజిస్టర్, టీఏఎఫ్ఆర్సీ సమావేశ తీర్మానాలను తెప్పించి పరిశీలించిన మీదట ప్రాథమికంగా ఉత్తర్వులు ఇవ్వడానికి సరైన కారణాలను కాలేజీలు సమర్పించలేదని పేర్కొంది. అందువల్ల ఫీజుల పెంపునకు అనుమతించాలంటూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని, అయితే కాలేజీలు సమర్పించిన ప్రతిపాదనలపై శుక్రవారం నుంచి 6 వారాల్లోగా నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి సిఫారసు చేయాలంటూ టీఏఎఫ్ఆర్సీకి ఆదేశాలు జారీచేసింది. ఫీజులు తుదితీర్పునకు లోబడి ఉంటాయని వెబ్సైట్, మరే ఇతర మార్గాల ద్వారా అయినా విద్యార్థులకు తెలియజేయాలని కన్వీనర్ను ఆదేశించింది. ఇంజినీరింగ్ కాలేజీల్లో గత బ్లాక్ పీరియడ్ ఫీజులే 2025-26కు వర్తిస్తాయంటూ ప్రభుత్వం జారీచేసిన జీవో26ను సవాల్ చేస్తూ పలు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లపై వాదనలను విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. కాలేజీల ప్రతిపాదనలను టీఏఎఫ్ఆర్సీ ఆమోదించలేదని, కాలేజీలు మళ్లీ వెనకడుగు వేయకుండా కేవలం సంతకాలు మాత్రమే తీసుకుందని పేర్కొన్నారు. అడ్మిషన్ల షెడ్యూలు విడుదల చేసినప్పటికీ అంతా పూర్తయ్యాక చివరి క్షణంలో లంచ్మోషన్ రూపంలో కాలేజీలు పిటిషన్లు దాఖలు చేయడానికి సమర్థనీయమైన కారణాలను పేర్కొనలేదన్నారు. ఒక పిటిషన్లో ఓ కాలేజీ (సీబీఐటీ)కి ఫీజుల పెంపునకు అనుమతిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిందన్న అంశంపై స్పందిస్తూ.. ఫీజుల పెంపునకు ఆమోదించినట్లు ఉత్తర్వుల్లో ఉందని, దీనిపై పునఃపరిశీలించాలని కోరనున్నామని టీఏఎఫ్ఆర్సీ న్యాయవాది చంద్రశేఖర్రెడ్డి వెల్లడించారని, అందువల్ల ఆ విషయంలోకి వెళ్లదలచుకోలేదన్నారు. కాలేజీలు లేవనెత్తిన అన్ని అంశాలను తుది విచారణలో పరిశీలిస్తామన్నారు.

శనివారం । 12 । జూలై । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# 14న ఎడ్‌సెట్, పీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

సాక్షి, హైదరాబాద్: ఎడ్‌సెట్, పీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూళ్లు ఈనెల 14న విడుదలవుతాయి. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి నేతృత్వంలో సెట్ కమిటీ శుక్రవారం సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. సమావేశంలో సెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి, మండలి వైస్ చైర్మన్లు పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. కౌన్సెలింగ్ తేదీల వివరాలిలా ఉన్నాయి.

| | ఎడ్‌సెట్ | పీఈసెట్ |
|---|---|---|
| నోటిఫికేషన్ | 14.7.25 | 14.7.25 |
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ | 21.7.25 - 31.7.25 | 23.7.25 - 29.7.25 |
| ధ్రువపత్రాల పరిశీలన | 23.7.25 - 26.7.25 | 25.7.25 - 26.7.25 |
| తప్పుల సవరణ | 2.8.25 | 30.7.25 |
| వెబ్ ఆప్షన్లు ఫేజ్-1 | 4.8.25 - 5.8.25 | 31.7.25 - 1.8.25 |
| వెబ్ ఆప్షన్ల ఎడిట్ | 6.8.25 | 2.8.25 |
| సీట్ల కేటాయింపు | 9.8.25 | 4.8.25 |
| కాలేజీలో రిపోర్టింగ్ | 11.8.25-14.8.25 | 5.8.25 - 8.8.25 |
| క్లాసులు ప్రారంభం | 18.8.25 | 11.8.25 |